www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 18 ఏప్రిల్ 2023
5
చిత్తూరు

రీసర్వే మొదటి దశ పూర్తిచేయాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్
రాష్ట్రప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఇచ్చిన కాలపరిమితి లోపల ఈకార్యక్రమాన్ని మొదటిదశ పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ సర్వే అధికారులు రెవెన్యూ, మైనింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1.44లక్షల సర్వేరాళ్లు అవసరం ఉన్నాయని ఇప్పటివరకు 70,000 సరఫరా చేయడం జరిగిందనన్నారు. ఇందుకు అవసరమైన రాళ్లు మైనింగ్ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. మైనింగ్ శాఖ, రెవెన్యూశాఖతో సమన్వయం చేసు కోవాలన్నారు.

ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి

ప్రశాంత్‌నగర్ ప్రజలకు రవాణాసౌకర్యం కల్పించాలి : సిపిఐ-సిపిఎం ప్రచారభేరి డిమాండ్

ప్రశాంత్‌నగర్‌లో సాగుతున్న ప్రచారభేరి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సిపిఎం- సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచారభేరి నాలుగవ రోజు చిత్తూరు ప్రశాంతినగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ మాట్లాడుతూ మోడీని గద్దె దించండి.. దేశాన్ని రక్షించండి.. ప్రచారభేరి కార్యక్రమాన్ని ప్రశాంతినగర్‌లో జరిగిందన్నారు. ప్రజలు బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, కూతవేటు దూరంలో ఎస్పీ కార్యాలయం ఉన్నప్పటికీ రక్షణ లేదని వెంటనే ఔట్‌పోస్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ అనుసరిస్తున్న నియంతత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజాపోరాటాలు చేస్తున్న సీపీఐ, సిపిఎం చేసే ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ తిరిగి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటికోసం మీరు చేస్తున్న కార్యక్రమం అభినందనీయమని ప్రజల నుండి స్పందన వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేంద్రన్, చిట్టెమ్మ, జ్యోతిరావు, సిపిఐ నాయకులు దాసరి చంద్ర, విజయగౌరి, మణి, బాలాజీ పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందే..

నగరి: ప్రజలపై భారాలు మోపుతూ ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతూ కొత్త పరిశ్రమలు నేలకొల్పని మోడీ ప్రభుత్వాన్ని సాగనపాల్సిందేనని సిపిఎం సిపిఐ ప్రచార భేరి కార్యక్రమంలో నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నగరి మున్సిపాలిటీలోని 10వ వార్డులో ప్రచార భేరి కార్యక్రమాన్ని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాషా, విజయ్ కుమార్, రూప్‌కుమార్, మురళి, సిపిఎం కార్యదర్శి పెరుమాళ్, తదితరులు పాల్గొన్నారు.

నగరిలో సాగుతున్న ప్రచారభేరి

ఉపాధి కార్మికులకు
వేసవి భత్యం ఏది..?

- మండుటెండల్లోనే పనులు
- కనీస వసతుల కరువు

ఎండలో ఉపాధి పనులు చేస్తున్న మహిళా కూలీలు

ప్రజాశక్తి- యాదమరి
ఎండలు మండుతున్నాయి... ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్య నమోదు అవుతుంది... ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అదే తీవ్రత అయితే ఉపాధి కూలీలకు మాత్రం మండుటెండల్లో కూలీలకు తప్పడం లేదు. కూలీకి వెళితేనే ఇల్లు గడిచే పరిస్థితి. మధ్యాహ్నం వేళలో ఉపాధి పనులకు విరామం ఇస్తున్నా కూలీలకు వేసవి ఇబ్బందులు తప్పడం లేదు. పనిచేసే చోట నిలువనీడ లేక తాగేందుకు నీరు లేక నేలగట్టిగా ఉండడంతో గుణపంతో తవ్వుతుంటే చేతులు బొబ్బలు వస్తున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతుండడంతో కూలీలు కష్టంగా మారింది. అధికారులు మాత్రం నిబంధనల మేరకు కూలీలకు రోజుకు రూ.272లు చెల్లిస్తున్నామని చెబుతున్నారు.

చిత్తూరు జిల్లాలో కూలీలందరికీ సరిపడా వ్యవసాయ పనులు లేవు. దీంతో ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో 31 మండలాల్లో 2,51,981 కుటుంబాలకు జాబ్‌కార్డులు ఇవ్వడం జరిగింది. అందులో 1,96,629 కుటుంబాలు అవసరాన్ని బట్టి ఉపాధి పనులకు హాజరవుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఉపాధి కూలీలు 3,33,414 మంది ఉన్నారు. అందులో మహిళలు 1,82,734 మంది ఉన్నారు. ఇందులో ఎస్సీలు 96,920 మంది, ఎస్టీలు 1164 మంది బీసీ, ఓసీ, ఇతరులు 2,25,330 ఉపాధి కూలీలు ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో 31 మండలాల్లో లక్ష మందికి ఉపాధి పనులు కల్పించాల్సి ఉండగా ప్రస్తుతం 45,915 మంది రోజువారి పనులకు హాజరవుతున్నారు.

జిల్లాలో 45.92శాతం ఉపాధి కూలిపనులు కల్పిస్తున్నారు. వేసవి కాలంలో ఉపాధి కూలీలకు అదనపు వేతనం 20 నుండి 30 శాతం వస్తుండేది. అయితే కేంద్ర ప్రభుత్వం 2021, 15 నవంబర్ నుండి అదనపు భత్యం తీసేసింది దీంతో వేసవికాలంలో ఉపాధి కూలీలు పనులు చేసేందుకు ఎక్కువ సంఖ్యలో ముందుకు రావడం లేదు. గతంలో కార్మికులకు వేసవి కాలంలో ఫిబ్రవరిలో 20 శాతం మార్చిలో 25శాతం ఏప్రిల్, మే నెలలో 30శాతం జూన్‌లో 20శాతం అదనపు భత్యం చెల్లించేవారు. గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి అధనపు భత్యం చెల్లించకపోవడంతో వేసవిలో ఉపాధి కూలీలకు కూలీ గిట్టుబాటు కాకపోవడంతో కూలీల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నది. కొత్త ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి లేబర్ బడ్జెట్‌కు 50శాతం మేర కేంద్రం కోత పెట్టింది. ఫలితంగా అందరికీ పనికల్పించడం రాష్ట్ర ప్రభుత్వానికి పెద్దసమస్యగా మారింది. ఒకరిద్దరు చేసే పనులకు సైతం పది మందిని కేటాయిస్తుండడంతో రోజువారి వేతనాలు గణనీయంగా పడిపోయాయి.

టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేవు...

వేసవిలో ఉపాధి పని ప్రదేశంలోనే కూలీల కోసం ప్రత్యేకంగా టెంట్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఓఆర్ఎస్ మజ్జిగ ప్యాకెట్లను సరిపడా పంపిణీ చేయాల్సి ఉంది. అందుకు సంబంధించిన నిధులను కేంద్రం కట్ చేసింది. దీంతో మండే ఎండల్లోనే కార్మికులు ఉపాధి పనులకు హాజరవుతున్నారు. లేబర్ బడ్జెట్ కోత సమ్మర్ అలవెన్సు, టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీపై కేంద్రాన్ని నియదీయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మిన్న కుండటంపై వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి పథకాన్ని ఉద్దేశపూర్వకంగా ఎత్తేసే కుట్రలో భాగంగానే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను క్రమంగా తగ్గిచేస్తుందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి వేసవికాలం అలవెన్స్‌లపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడాలని కార్మికులు కోరుతున్నారు. రాష్ట్రానికి అధికంగా మెటీరియల్ కంటెంట్ నిధులు మంజూరయ్యేందుకు కారణమైన ఉపాధి కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని వ్యాఖ్యలు లేకపోలేదు. వేసవికాలం భత్యంతో పాటు పనిప్రదేశంలో టెంట్లు ఏర్పాటు చేయాలని ఓఆర్ఎస్ మజ్జిగ ప్యాకెట్ల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం దష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కూలి గిట్టుబాటు కావడం లేదు...

మండలంలోని కోనపల్లి పరిధిలో ఎస్సీ కాలనీలో చెందిన కొంతమంది ఉపాధి కూలీలు పనులు చేస్తున్న చోట నేలగట్టి పడిపోయింది. అందులో బండరాలు రావడంతో కూలీ గిట్టుబాటు కావడం లేదు. ఉపాధి పనులు చేసే చోట ప్రథమ చికిత్సకిట్లు ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్న అవి ఏమీ ఏర్పాటు చేయలేదు. ఏదైనా గాయాలు అయితే ఆసుపత్రులకు వెళ్లాల్సిందే వేసవి దష్టిలో ఉంచుకొని సమీపంలోని చెరువుల్లో ఉపాధి పనులు కల్పించాలని అధికారులు అడిగిన పట్టించుకోవడం లేదని కూలీలు వాపోతున్నారు.

ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పిస్తాం

ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వేసవి భత్యం అలవెన్సులు ఇవ్వడం లేదు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు మార్చి 30వ తేదీ వరకు ఉపాధి కూలీల అకౌంట్లో జమ అయ్యాయి. ఉపాధి కూలీల సంఖ్య పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం.

- గంగా భవాని, ఉపాధి హామీ పథక సంచాలకులు, చిత్తూరు జిల్లా

'ఉపాధి' కూలీలకు వేసవి అలవెన్సులు ఇవ్వాలి

- వాడ గంగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి

ఉపాధి హామీ చట్ట ప్రకారం వేసవికాలంలో కూలీలకు అదనపు అలవెన్స్ ఇవ్వడంతో పాటు మజ్జిగ, నీరు, టెంట్లు ఏర్పాటు చేయడానికి అలవెన్సులు వస్తుండేవి, ప్రస్తుతం ఇవేమీ రావడం లేదు ఎండల తీవ్రతను దష్టిలో పెట్టుకొని జిల్లాలో ఉపాధి కూలీలకు పైసౌకర్యాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు సోమవారం కలెక్టర్‌కి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ తో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ఉపాధి హామీ పథకంలో 50వేల మంది పనిచేస్తూ ఉపాధి పొందుతున్నారని, కష్టకాలంలో అంతోఇంతో పేదలను ఆదుకుంటున్న ఏకైక రంగం ఉపాధి హామీ పథకం అని తెలిపారు. ఈపథకంలో వేలాది మంది కూలీలు పనిచేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ పథకం నడుస్తున్నప్పటికీ రోజురోజుకి ఈపథకంలో కూలీలకు సౌకర్యాలు తగ్గిపోతున్నాయని అన్నారు. కూలీ రూ.15లు అదనంగా పెంచినప్పటికీ జిల్లాలో అనేక మండలాల్లో అమలు కావడం లేదన్నారు. అధికారులు అన్ని మండలాల్లో పనికల్పిస్తున్నామని చెప్తున్నప్పటికీ అనుకున్న మేర పని దొరక్క కూలి గిట్టుబాటు కావడం లేదని కూలీలు వాపోతున్నారని తెలిపారు. ప్రభుత్వాల లక్ష్యం నెరవేరాలంటే ఈ పథకంలో ఉన్న అన్నిరకాల సౌకర్యాలను కూలీలకు అందజేయాలని ఆయన కోరారు. సంవత్సరాల మేర కూలీలకు పారా, గడ్డపార, తట్ట లాంటి వస్తువులేవి సరఫరా చేయడం లేదు. కూలీలే సొంత వస్తువులతోనే పనిచేస్తున్నప్పటికీ సరిపడా కూలి గిట్టుబాటు కావడం లేదని ఇప్పటికైనా మీరు చొరవచేసి జిల్లాలో ఉపాధి హామీ కూలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

665 సచివాలయ సిబ్బందికి
షోకాజ్ నోటీసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:
గ్రామ సచివాయాల్లో పనిచేస్తున్న సంక్షేమ, విద్యా సహాయకులు, వార్డు సంక్షేమ అభివృద్ధి సహాయకులు తమ కేటాయియిర విధులు సక్రమం నిర్వహించలేదంటూ జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన విధుల్లో వీరు అలసత్వం ప్రదర్శించారు. మీపై ఎందుకు క్రమశిక్షణా చర్యలు తీసుకోకూడదో... సంజాయిషీ ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీచేసిన వారిలో జిల్లాలోని సచివాలయాల్లో పనిచేస్తున్న సంక్షేమ అభివృద్ధి సహాయకులు 128, మహిళా సంరక్షణ కార్యాదర్శులు 157, ఇంజనీరింగ్ సహాయకులు, వార్డ ఎమినిటి కార్యాదర్శులు 380మంది ఉన్నారు. అంగన్వాడీ కేంద్రాల తనిఖీలు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు తనిఖీలు చేసి ఆన్‌లైన్‌లో సంబంధిత రిపోర్టులు పొందుపరచని కారణంగా వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్న జిల్లా కలెక్టర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఓటర్ లిస్టు జాబితా
పక్కాగా తయారు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్
ఓటరుగా నమోదుకు చేపట్టే మార్పులు, చేర్పులు కార్యక్రమం అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి ఈ ఏడాది రెండవ విడత అనుమతి ఇచ్చిన సందర్భంగా ఈకార్యక్రమాన్ని చేపట్టే విధానంపై జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ మేఘస్వరూప్, ట్రైనీ డిప్యూటీ కమిషనర్ కిరణ్మయి, డిఆర్ఓ రాజశేఖర్‌లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేపట్టాలని ఈ కార్యక్రమం క్షేత్రస్థాయినుంచి అత్యంత పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. బిఎల్ఓ అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించాలన్నారు. దీనికి సంబంధించి ఒక ప్రత్యేక వెబ్సైటును ప్రారంభించాలని, జిల్లాస్థాయిలో ఈ కార్యక్రమానికి ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

పుంగనూరు ఘటనపై
సమగ్ర విచారణ చేపట్టాలి
కలెక్టర్‌కు సిపిఎం వినతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్
పుంగనూరులో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్లను పోలీసులు తొలగించడాన్ని ప్రశ్నించిన దళిత యువకులపై దారుణంగా దాడిచేసి కేసు పెట్టిన సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు సోమవారం కలెక్టర్ కి విన్నవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్ల తొలగింపుపై పోలీసులు ప్రదర్శించిన తీరు బాధాకరమన్నారు. తొలగించడాన్ని ప్రశ్నించిన దళిత మాజీ ఎంపీటీసీ ఆనందపై పోలీసులు వ్యవహరించిన తీరు సిగ్గుచేటు అన్నారు. తొలగించాల్సి వస్తే పద్ధతి ప్రకారం తొలగించాలేగాని కొట్టాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు. పుంగనూరు ప్రాంతంలో ప్రతి చిన్న సంఘటనలను భూతద్దంలో చూస్తూ ప్రతిపక్షాలను ఉక్కుపాదంతో మోపడం దుర్మార్గమన్నారు. మొన్నటి వరకు అధికారపార్టీ రౌడీలు దౌర్జన్యాలు చేస్తుంటే నేడు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పోలీసులే ప్రత్యక్షంగా రౌడీలా దౌర్జన్యం చేయడం దారుణమన్నారు. అంబేద్కర్ ఫ్లెక్సీలు పెట్టే స్వేచ్ఛ కూడా లేదా, అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీలు మాత్రం ఎన్ని రోజులైనా ఉండొచ్చా అవి మాత్రం కనపడవా అని ప్రశ్నించారు. పోలీసులు వ్యవహరించిన తీరుపై సమగ్ర విచారణ చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని, భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

'స్పందన'కు అర్జీలు 211

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ట్రైనీకలెక్టర్ వై.మేఘ స్వరూప్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయిలతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. రెవెన్యూశాఖకు 136, హౌసింగ్ శాఖకు 14, పంచాయతీ రాజ్‌కు 1, విద్యాశాఖ 1, జిల్లా ఉపాధి కల్పన శాఖ 2, డిసిహెచ్ఎస్ 1, ఐసిడిఎస్ 1, విభిన్న ప్రతిభావంతులశాఖ 1, ఎల్‌డిఎం 1, ఏపి బెవరేజస్ లిమిటెడ్ 2, డిఎం అండ్ హెచ్ఓ 3, పోలీస్‌శాఖకు 3, పశుసంవర్ధక శాఖ 1, నేషనల్ హైవే 1, ఏడీ సర్వే 3, పింఛన్లు, రేషన్ కార్డ్స్ 40 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓకు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, వచ్చిన అర్జీలపై సత్వరం చర్యలు తీసుకుని పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

వినతులను క్షేత్రస్థాయిలో విచారించండి: కమిషనర్

'స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినతలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించాలని నగర కమిషనర్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రతి వినతిపత్రాన్ని ఆన్లైన్లో నమోదు చేయాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి సమస్యలు పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన వినతులపై నివేదిక సమర్పించాలన్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ -5, టీపీవో -3, మెప్మా -1 చొప్పున మొత్తం తొమ్మిది వినతులు అందినట్లు కమిషనర్ తెలిపారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్ అరుణ

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

ప్రజాసమస్యల పరిష్కార వేదికగా 'స్పందన'

స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పి రిషాంత్ రెడ్డి ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్పిని, అడిషనల్ ఎస్పీ ఎస్ఐబి శ్రీలక్ష్మిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరితగతిన విచారణ జరిపి ఫిర్యాదుదారులకి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మొత్తం 24 ఫిర్యాదులు అందాయి, కుటుంబ తగాదాలు 2, వేధింపులు 12, ఆస్తి తగాదాలు 10 ఉన్నట్లు తెలిపారు.

విలువైన ప్రభుత్వ భూమి వైసిపి కార్యాలయానికి...

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పేదల ఇండ్ల స్థలాలకు కొండలు, గుట్టలే... కేంద్ర విద్యాలయం ఏర్పాటుకు జిల్లా కేంద్రంలో ఐదు ఎకరాల స్థలం లేక రెండేళ్ళుగా నిరీక్షణ.. ఇది చిత్తూరు జిల్లా కేంద్రంలో పరిస్థితి.. ఇండ్ల నిర్మాణం కోసం భూములు కావాలంటే కొండలు, గుట్టలనే చూపుతున్న రెవెన్యూ అధికారులు ప్రభుత్వం స్థాపిస్తున్న కేంద్ర విశ్వవిద్యాలయం కోసం ఐదు ఎకరాల స్థలం చూపకపోవడంతో రెండేళ్ళుగా కేంద్ర విద్యాలయం శంఖుస్థాపనకు నోచులేదు.

అయితే వైసిపి పార్టీ కార్యాలయం అనగానే నగరపాలక సంస్థ పరిధిలోని రెడ్డిగుంట నూతన కలెక్టరేట్‌కు సమీపంలో వేలూరు- బెంగుళూరు బైపాస్- రోడ్డు పక్కనే ఐదు ఎకరాలకు పైగా భూమిని ఆగమేఘాల మీద గుర్తించి వైసిపి కార్యాలయానికి కారు చౌవకా 33 ఏడ్లకు ఏకరం రూ. 33 వేల చొప్పున రెండు ఎకరాలు రూ.66వేలకు అప్పగించేశారు. ఇదేమని రెవెన్యూ అధికారులను అడితే ప్రభుత్వ జీవో అధికార పార్టీ కార్యాలయం కోసం దరఖాస్తు చేసుకున్నారంటూ కాకమ్మ కబ్బుర్లు చెబుతున్నారు.

సొంతిటి కళ నెరవేరుస్తాంమంటూ జగన్నన కాలనీల ఏర్పాటుకు సెంటు స్థలం తలమాసిన పేదోళ్ళకు కొండలు, గుట్టలే నివాస యోగ్యమైన స్థలాలంటూ రెవెన్యూ అధికారులు కట్టబెట్టారు. చిత్తూరు నగర పాలక పరిధిలో ఏర్పాటు చేసిన ఎనిమిది జగనన్న కాలనీ లేఓట్లు ఊరికి దూరంగా కొండలు గుట్టలు కావడంతో ఇండ్ల నిర్మాణం చేసుకోవడానికి కొండలు, గుట్టలను చదును చేయలేక అనేకమంది ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేదు. మరోవైపు మౌలిక వసతులు అంతతమాత్రమే... డ్రైనేజీ, విద్యుత్, తాగునీటి సమస్యలతో నిర్మాణాలకు లబ్దిదార్లు ముందుకు రావడం లేదు. ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసే రూ.1.80వేలలో జగనన్న కాలనీలో మొండిగోడలతో దర్శనం ఇస్తున్నాయి.

జేసిబిలతో చదును చేస్తున్న వైసిపి కార్యాలయానికి కేటాయించిన రెండు ఎకరాల భూమి

66 వేలకు రెండు ఎకరాలు...

వైసిపి కార్యాలయ నిర్మాణం కోసం జిల్లా కేంద్రంలో 210 బార్6లో ఆగమేఘాల మీద రెవెన్యూ అధికారులు రెండు ఎకరాల స్థలాన్ని 33ఏండ్లకు కట్టబెట్టారు. ఆ స్థలం తమదే అంటూ బ్రిటీష్ వారి కాలంలో ఇరువారం దళితవాడకు చెందిన నారాయణస్వామికి అప్పట్లో 7.5ఎకరా స్థలం కేటాయించిందని నాటి నుండీ తమ ఆధీనంలో ఉందంటూ మాజీ కౌన్సిలర్ రాజేశ్వరి న్యాయస్థానంలో పోరాటం చేస్తోంది. వైసిపి కార్యాలయం కోసం స్థానిక ఎంఎల్ఏ తమస్థలానికి కాజేయాలని చూస్తున్నారంటూ న్యాయపోరాటాన్ని సాగిస్తోంది. గతంలో రెండు పర్యాయాలు ఈ స్థలాన్ని వైసిపి కార్యాలయం కోసం అప్పగించేందుకు ప్రయత్నించిన రెవెన్యూ అధికారులు రాజేశ్వరి కుటుంబం, ఇరువారం దళతులు ప్రతిఘటించడంతో వెనుదిరిగారు. జిల్లా ఓ ప్రముఖ వైసిపి ప్రజాప్రతినిధి ఒత్తిడి మేరకు సోమవారం ఉన్న ఫలంగా వైసిపి కార్యాలయాన్ని రెండెకరాల స్థలం అప్పగించేందు ఆర్‌డిఒ, చిత్తూరు తహశీల్దార్ కార్యాలయ డిటి, టూటౌన్ సిఐ మద్దాచారి భారీ పోలీసు భద్రత నడుమ జేసిబిలతో వైసిపి కార్యాలయం కోసం మంజురు చేసిన రెండెకరాల స్థలాన్ని చదును చేసేందుకు ప్రయత్నించారు.

ఆ స్థలం మాదే...

ఆ స్థలం మాదే బ్రిటీష్ కాలంలో సర్వే నెంబర్ 210 భార్ 6, 210 బార్ 7లో 7.5 ఎకరాలు మా పూర్వీకులు పేరుపై ఇచ్చారు. నాటి నుండీ సాగుచేస్తున్నాం. వ్యవసాయ బావి, బోరు ఉంది. ఇటీవల కొంత కాలంగా నీరు లేక సాగుచేయడం లేదు. మా వద్ద భూమికి సంబంధించిన హక్కు పత్రాలున్నాయి. ఉద్దేశ పూర్వకంగా స్థానిక ఎంఎల్ఏ తన స్థలానికి దారి ఏర్పాటు చేసుకోవడం కోసం వైసిపి కార్యాలయం పేరుతో భూమిన కాజేయాలని చూస్తున్నారని బాధితురాలు మాజీ కౌన్సిలర్ రాజేశ్వరి ఆరోపిస్తున్నారు. అయితే రెవెన్యూ అధికారులు మాత్రం రెండు ఎకరాల మాత్రమే రాజేశ్వరికి చెందిన పూర్వికులపై పట్టాఉందని మిగిలిన ఐదేకరాలు ప్రభుత్వ స్థలమని అందో రెండు ఎకరాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2021లో వైసిపి కార్యాలయం కోసం ప్రభుత్వస్థలం కేటాయించాలనే విజ్ఞప్తి మేరకు జీవో ప్రకారమే మంజురు చేశామని చెబుతున్నారు. పేదలకు కొండలు, గుట్టలా అత్యంత విలువైన భూమి వైసిపి కార్యాలయానికా అంటూ పేదలు రెవెన్యూ అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

మా భూమిని లాక్కోవద్దు అంటూ ప్రశ్నించిన మాజీ కౌన్సిలర్ రాజేశ్వరిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

సహకార సంఘాల బలోపేతానికి చర్యలు

జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు



ప్రజాశక్తి-వి.కోట: సహకార సంఘాలను బలోపేతం చేయడంతోనే రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు తెలిపారు. మండల కేంద్రమైన వి.కోటలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రాంగణంలో సోమవారం గోనుమాకులపల్లి సింగిల్ విండో నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్మన్ నూతన ఛైర్మన్‌గా ఎంపికైన బి.శ్రీరాములు రెడ్డి, నూతన డైరెక్టర్లు బాలవర్ధరాజు, గంటలప్ప గౌడులను ఘనంగా సన్మానించారు. అనంతరం జడ్పీ ఛైర్మన్ మాట్లాడుతూ సహకార సంఘాల పరిధిలోని రైతులకు ప్రభుత్వం అందించే రాయితీలతో కూడిన రుణాలను అందించి వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడాలని నూతన పాలకవర్గానికి సూచించారు. రైతులను బ్యాంకులతో అనుసంధానం చేసి ఆర్థిక కార్యకలాపాలు మెరుగు పడేందుకు తోడ్పడాలన్నారు. నూతన పాలకవర్గాన్ని వైసీపీ నేతలు, అభిమానులు, సహకార కేంద్ర బ్యాంక్ సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సలహా మండలి సభ్యులు గౌస్, ముదరం దొడ్డి సింగిల్ విండో అధ్యక్షుడు గోపిరెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలగంగాధర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు దవనంజ్య, సర్పంచ్ శ్రీనివాసులు, పలువురు నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

మల్లేశ్వర స్వామికి పట్టువస్త్రాల సమర్పణ

మండల పరిధిలోని కమ్మేపల్లి గ్రామంలో వెలసిన త్రిపుర సుందరేశ్వరి దేవి సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయ వార్షికోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలను సాంప్రదాయ పద్ధతిలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఛైర్మన్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో హోమాలు నిర్వహించి పూజలు చేశారు. మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు ఆలయానికి విచ్చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నేను మీ ఇంటి బిడ్డనే: మంత్రి రోజా

ప్రజాశక్తి-నగరి: నేను మీ ఇంటి బిడ్డనే అని భావించాలని, ఏ సాయం అవసరమైనా ఏ భేషజాలు లేకుండా తనను అడగవచ్చని మంత్రి రోజా అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి రోజా తన నివాసంలో నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు సోమవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముస్లిం సోదరులను తన ఇంటికి పిలిచి ఇఫ్తార్ విందు పెట్టాలన్న కోరిక ఉండేదని అది నేడు తీరిందన్నారు. ఈ కార్యక్రమంలో అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ అర్హులైన మైనారిటీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి, కలెక్టర్ ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. కార్యక్రమంలో రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కే సెల్వమణి, మైనార్టీ కార్పొరేషన్ ఈడి చిన్నారెడ్డి, ఆర్డీఓ సుజన, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ మాహిన్, నాయకులు జైలాబ్దీన్, ముబారక్, ఇమ్రాన్‌ఖాన్, మత పెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తుగడంవారి పల్లి, వడ్డీపల్లి, అడుసుపల్లి, ఎర్రనాగుల వారి పల్లి తదితర పాఠశాలల్లో ఈ వేడుకలను జరుపుకున్నారు. సరస్వతి పూజ, ఓంకార పూజ అనంతరం విద్యార్థులకు తీర్థ ప్రసాదాలను పంచి, ఉపాధ్యాయులు ఆశీర్వాదాలు అందించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల యాజమాన్య కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టిడిపి సీనియర్ నాయకులకు పరామర్శ

ప్రజాశక్తి-పలమనేరు: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులను మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పరామర్శించారు. అనారోగ్య కారణాలతో శస్త్ర చికిత్సలు జరిగిన వారిని స్థానిక నేతలతో కలిసి వెళ్ళి సోమవారం ఆయన వారితో మాట్లాడారు. ఆ మేరకు పట్టణంలోని బోయ వీధికి చెందిన పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్యను, పలమనేరు మండలం కొలమాసనపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మోహన్ రామిరెడ్డిని ఆయన కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు గిరిబాబు, చాంద్ భాష, ఖాజా పీర్, సుబ్రహ్మణ్యం గౌడ్, గ్యాస్ నాగరాజు, మాబాషా, అములు, లోకేష్ ఆచారి, శ్రీనివాసులు, బాబాజాన్, మండల నాయకులు జగదీష్ నాయుడు, పెద్దబ్బ, నాగరాజ్ రెడ్డి, గణేష్, సెల్వరాజ్, సుబ్రహ్మణ్యం పిళ్ళై, వెంకటరమణ రెడ్డి, గిరి పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల తనిఖీ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలను ఎంపీడీవో నాగరాజు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. జగనన్న లేఔట్లలో లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇండ్లను వేగవంతం చేయాలని సూచించారు. సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది పని తీరు, హాజరు, స్పందన అర్జీలపై పలు సూచనలను అందజేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని, విద్యార్థుల హాజరు పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మేనక, హౌసింగ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఎండలు ఎక్కువగా ఉన్నాయని, వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. సోమవారం రాజు పల్లి సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజలందరూ ఇంటి దగ్గరే ఉండాలని, అత్యవసర సమయాల్లో తప్ప మిగతా సమయాల్లో బయటకు వెళ్ళవద్దని సూచించారు. వద్ధులు, పిల్లలు, గర్భిణులు ఎండ తీవ్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

ఆంజప్పకు అంబేద్కర్ సేవా పురస్కారం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టిఐ సెల్ అధ్యక్షులు ఆంజప్ప సోమవారం అంబేద్కర్ సేవా పురస్కారం అవార్డు అందుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని సరస్వత పరిషత్‌లో అంబేద్కర్ సేవ పరిష్కార అవార్డుల కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ అంకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నిడిగుంట గ్రామానికి చెందిన ఆంజప్ప స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ ఛైర్మన్ చేతుల మీదుగా 2023 అంబేద్కర్ సేవా పురస్కారం అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఛైర్మన్ అంకయ్య చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషం అని, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ అవార్డు ఉత్సాహాన్ని ఇచ్చిందని అన్నారు.

ఎమ్మార్పీఎస్ జాతీయ సదస్సుకు మండల నాయకుల హాజరు

ప్రజాశక్తి-సోమల: తిరుపతి యూనివర్సిటీలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ సదస్సు కార్యక్రమానికి మండలంలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఎమ్మార్పీఎస్ మండల యువ నాయకులు మాటూరి మురళి ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు అంజలి ఘటించారు. అనంతరం అధిక సంఖ్యలో యువకులు, దళితులు తరలివెళ్లారు. కార్యక్రమంలో ప్రకాష్, మొగిలి ఈశ్వరయ్య, 200 మందికి పైగా యువకులు తరలివెళ్లారు.

మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టండి: జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: జిల్లాలో జరుగుతున్న గృహ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు సంబంధింత శాఖల వారు సమన్వయంతో పనిచేసి వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ, సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 573 లేఅవు ట్లకు సంబంధించి ఇండ్ల నిర్మాణం పురోగతి వేగవంతానికి అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ కనెక్షన్లకు రెండు నెలల్లో పూర్తిగా శాశ్వతంగా ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. డిఆర్‌డిఎ శాఖతో ఇళ్ల నిర్మాణాలకు మంజూరు చేసే రూ.36 వేలను ఉపయోగించుకునేలా చూడాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు మెప్మా, డిఆర్డిఎతో రూ.168 కోట్ల వరకు ఇచ్చినట్లు, అర్హులైన వారికి మరింత ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్‌తో లేఔట్లకు సంబంధించి అప్రోచ్ రోడ్లు నిర్మాణం వేగవంతంగా చేయాలని పంచాయతీరాజ్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఎస్ ఈ పంచాయతీ రాజ్ చంద్రశేఖర్ రెడ్డి, హౌసింగ్ పీడీ పద్మనాభం, మెప్మా పీడీ రాధమ్మ, డిఆర్డిఏ పిడి తులసి, డ్వామా పిడి గంగాభవాని, ఎస్ ఈ ఎస్ పి డి డీసీఎల్ శ్రీహరి, ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్ శంకర్ బాబు, చిత్తూరు నగరపాలక కమిషనర్ అరుణ, ఇతర హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఫ్లెక్సీ తొలగింపుపై ఎస్పీకి ఫిర్యాదు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పుంగనూరులో ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఫ్లెక్సీలు తొలగించొద్దు అని కోరితే తనను చిత్ర హింసలకు గురి చేశారని పుంగనూరు ఎస్ఐ మోహన్‌కుమార్‌పై పుంగనూరు దళిత సంఘాల నేతలు సోమవారం జిల్లా ఎస్పీకి పిర్యాదు చేశారు. అనతరం చిత్తూరులోని దర్గా సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట పోలీస్ తీరును నిరశిస్తూ నిరసన వ్యక్తం చేశారు. దళిత నాయకుడు ఆనంద్ మాట్లాడుతూ పుంగనూరులో అధికార పార్టీ ఫ్లెక్సీలు మినహా ఇతర ఫ్లెక్సీలు ఉండరాదని అంబేద్కర్ ఫ్లెక్సీలను కూడా తొలగించరని ప్రశ్నించిన తమను ఎస్ఐ మోహన్‌కుమార్ తీవ్రంగా కొట్టారని అగ్రవర్ణాల తొత్తుగా వ్యవహరించి, అకారణంగా తనను పోలీస్ స్టేషన్‌లో ఉంచి చిత్ర హింసలు పెట్టిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని బాధ్యతుడితో పాటు దళిత సంఘాల నేతలు కోరారు.

పుంగనూరు: రాజ్యాంగ నిర్మా త బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ తొలగింపుపై పుంగనూరులో పోలీసులు, మున్సిపల్ అధికారులపై జాతీయ ఎస్సీ కమిషన్ ఫిర్యాదు చేసినట్లు దళిత నాయకులు మాజీ ఎంపీటీసీ ఆనంద్ ఫిర్యాదు చేసినట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదు వివరాలు ఇలా.. పుంగనూరులో పలుచోట్ల ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించి పోలీసులు తనపై దాడి చేసినందుకు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్, జాతీ య మానవ హక్కుల సంఘం, గవర్నర్, రాష్ట్ర మున్సిపల్ ప రిపాలన శాఖ డైరెక్టర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, డీజీపీ, కలెక్టర్లకు ఫిర్యాదు చేయడం జరిగింది. అంబేద్కర్ ఫ్లెక్సీలను తొలగించి అవమాన పరచడమే కాకుండా తనపై దాడి చేసి అరెస్టు చేయడంపై న్యాయపోరాటం సాగిస్తానన్నారు.

ప్రతి ఇంట్లో వైసీపీ బాదుడు



ప్రజాశక్తి-నగరి: వైసీపీ పాలనలో పెరిగిన కరెంటు ఛార్జీలు, పన్నులు, నిత్యావసర ధరలతో ప్రతి ఇంట్లో బాదుడుతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని, ఎప్పుడు ఈ వైసీపీ ఖర్మ పోతుందని ఎదురుచూస్తున్నారని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం నగరి రూరల్ మండలం బీరకుప్పం, కన్నికాపురం, బీరకుప్పం దళితవాడల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, దోపిడీకి సంబంధించిన కరపత్రాలు పంచుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాలి భాను ప్రకాష్‌కు పంచాయతీ ప్రజలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తెలుగుదేశం పాలనలో వేసిన సిమెంటు రోడ్లు, ఎల్ఇడి వీధి దీపాలు వున్నాయని, నేడు వైసీపీ పాలనలో వాటికి మరమ్మత్తులు చేసే పరిస్థితి కనబడడం లేదని తెలిపారు. వైసీపీ పాలనలో అప్పులు కుప్ప తప్ప అభివద్ధి లేదని విమర్శించారు. కార్యక్రమంలో పంచాయతీ నాయకులు మునిక్రిష్ణారెడ్డి, మురుగేష్ రెడ్డి, భూపతి, మణి, గోవర్ధన్, రమేష్, శేఖర్, మండల పార్టీ ప్రెసిడెంట్ శివకుమార్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటరీ అధికార ప్రతినిధి చినబాబు, రాష్ట్ర టిఎన్‌టియుసి సెక్రటరీ కె.బాలాజీ, శ్రీనివాసులు రెడ్డి, దాము, వరదరాజులు, ఆనంద్, జయరాజ్, నారాయణస్వామి, ధనంజయ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రమౌళి వర్ధంతి

ప్రజాశక్తి-రామకుప్పం: వైసిపి కుప్పం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దివంగత నేత చంద్రమౌళి మూడవ వర్ధంతిని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పిటిసి నితిన్ రెడ్డి, మండల కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, ఎమ్మెల్సీ పిఎ మురుగేష్, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతిపురం: కుప్పం నియోజకవర్గ వైసీపీ పునరుత్తేజానికి ఊపిరిపోసిన దివంగత మాజీ ఐఏఎస్ అధికారి కె.చంద్రమౌళి 3వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో సోమవారం వైసీపీ నేతలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో చంద్రమౌళి చిత్రపటానికి పూలమాలవేసి నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు, ఎంపీపీ కే వసుంధర కోదండ రెడ్డి, మాజీ రెస్కో అధ్యక్షుడు జే చక్రపాణి రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీలు టీవీ పట్టాభి సరస్వతి రమేష్, కో ఆప్షన్ సభ్యుడు బి నిసార్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందజేత



ప్రజాశక్తి-సోమల: మండలంలోని అన్నెమ్మగారి పల్లె పంచాయతీకి చెందిన నెల్లిమంద పంచాయతీ గొల్లపల్లి నివాసి రమణమ్మ పంట పొలాలపై ఏనుగులు దాడి చేసి నష్టపరిచాయి. ప్రభుత్వం నుండి మంజూరైన రూ.11,250 ల నష్టపరిహారాన్ని బాధిత కుటుంబానికి సోమవారం ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ సిబ్బంది అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్లు నాగేశ్వరరావు, మోహన్, వైస్ ఎంపీపీ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-పలమనేరు: మునిసిపాలిటీలోని 13 వీధులలో నూతనంగా రూ.80 లక్షలతో తారు రోడ్లు, రూ.27 లక్షలతో సిమెంట్ రోడ్లను సోమవారం ఎమ్మెల్యే వెంకటే గౌడ ప్రారంభించారు. మున్సిపాలిటీ వ్యాప్తంగా ప్రజల ప్రయాణ ఇక్కట్లను తొలగించడానికి వివిధ ప్రాంతాలైన బసవన్న కట్ట స్ట్రీట్, బోయ వీధి మొదలు, కంసాల స్ట్రీట్, తహసీల్దార్ స్ట్రీట్, కసాయి స్ట్రీట్, సుబ్బన్న మిషన్ రోడ్, కిట్టన్న మిషన్ రోడ్, అయ్యకన్న స్ట్రీట్, ఆది ఆంధ్ర స్ట్రీట్, చైతన్య స్కూల్, కెవియస్ స్ట్రీట్ హాస్పిటల్ రోడ్, సూరప్ప స్ట్రీట్, బజంత్రి స్ట్రీట్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ పవిత్ర మురళీకష్ణ, వైస్ ఛైర్మన్ కిరణ్ కుమార్, కమల్ బాషా, కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్న పాలనకు ప్రజల బ్రహ్మరథం



ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలనకు గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని మండల వైసీపీ కన్వీనర్ శేఖర్ రాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కేశవకుప్పం, జీలవారికండ్రిగ, తానా ఇండ్లు, కేశవకుప్పం ఎస్టీకాలనీ గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ ప్రతి సామాజిక వర్గం ఆర్థికంగా అభివద్ధి చెందడానికి జగనన్న నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటికే 99 శాతం హామీలను నెరవేర్చారని తెలిపారు. గతంలో టీడీపీ సంక్షేమాల పేరుతో చేసిన మోసాలను గుర్తు చేస్తూ, జగనన్న అందిస్తున్న సంక్షేమాలను వివరిస్తూ ప్రజల అంగీకారంతో గోడలకు జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టికర్లను అంటించారు. కార్యక్రమంలో కేశవకుప్పం సర్పంచ్ జ్యోతి, ఎంపీటీసీ దేశమ్మ, నాయకులు దొరస్వామి, మాణిక్యాలరెడ్డి, చందురాజు, రాజ, చంద్రశేఖర్, ధనంజయరాజు, సచివాలయ కన్వీనర్లు, గహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని కంభం పల్లి పంచాయతీలోని గ్రామాలలో మా నమ్మకం నువ్వే జగన్ అంటూ వైసీపీ పార్టీ నాయకులు ఆదివారం రాత్రి దాసర్లపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుండి లబ్ది పొందిన పథకాల గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, వైసీపీ కంభంపల్లి పంచాయతీ కన్వీనర్లు బాలాజీ, హరి, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, వైసిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: పేద ప్రజల అభివృద్ధే రాష్ట్ర సీఎం జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం అని వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తగ్గువారిపల్లి పంచాయతీ ఆర్ఆర్ నగర్‌లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని సర్పంచ్ వాణి ప్రియా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదవాడు అభివద్ధి చెందాలని ఉద్దేశంతో సంక్షేమ ఫలాలను ప్రారంభించి ఆంధ్రప్రదేశ్‌ను అభివద్ధి దిశగా తీసుకుపోతు న్నారన్నారు. అనంతరం గడపగడపకు వెళ్లి సీఎం తలపెడుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. జడ్పిటిసి సోమశేఖర్, నాయకులు కష్ణారెడ్డి, గిరి బాబురెడ్డి, చాంద్ బాషా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని కీలపట్ల పంచాయతీలో సోమవారం మదర్ థెరిసా విద్యా సంస్థల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అకడమిక్ అధికారి రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అకడమిక్ అధికారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలు సేవా దక్పథాన్ని అలవాటు చేసుకోవాలని, అందులో భాగంగానే ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ఈ శిబిరం ఏర్పాటు చేసి ఈ పంచాయతీలోని గ్రామాల్లో వారం రోజులు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీంద్రబాబు, ప్రిన్సిపల్ సురేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

చలివేంద్రాలు...

ప్రజాశకి-గంగవరం: మండలంలోని గంగవరం ప్రభుత్వ ఆసుపత్రిలో, కల్లుపల్లి ఇండియన్ బ్యాంక్ ఆవరణ, ప్రాథమిక పాఠశాలలో సోమవారం కల్లుపల్లి చిన్న ఆధ్వర్యంలో చలివేంద్రాలను ప్రారంభించినట్లు డాక్టర్ శ్రీనివాసులు తెలియజేశారు. వేసవిలో ఆసుపత్రి, బ్యాంకులకు వచ్చే ప్రజలకు, పాఠశాలలోని విద్యార్థుల దాహం తీర్చడానికి ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంటామని అందులో భాగంగానే ఈసారి కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చిన్న తెలిపారు.

రేషన్ షాపును మార్చండి

ప్రజాశక్తి-యాదమరి: రేషన్ షాపును మార్చాలని ఓటేరి పల్లి గ్రామస్తులు సోమవారం తహశీల్దార్ వై చిట్టి బాబుకు వినతి పత్రం ఇచ్చారు. ఓటేరిపల్లి గ్రామస్తులకు 34 చౌక దుకాణం గ్రామస్తులకు అందుబాటులో లేకపోవడం, సక్రమంగా సరుకులు పంపిణీ చేయకపోవడంతో మాకు అందుబాటులో ఉండే 37వ చౌక దుకాణంకు మా రేషన్ కార్డులను బదిలీ చేయాలన్నారు. మాకు నిత్యావసర సరుకులు 37వ చౌక దుకాణంలో అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను గ్రామస్తులు కోరారు.

'ఫ్యామిలీ ఫిజీషియన్' సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-యాదమరి: ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక వైద్యాధికారి అనిల్ కుమార్ నాయక్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొట్టాల గ్రామంలో ఫ్యామిలీ ఫిజియన్ కాన్సెప్ట్‌తో 104 వైద్య సేవలు అందించారు. కార్యక్రమానికి హాజరైన వైద్యులు అనిల్ కుమార్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వారి గ్రామాల్లోనే వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను అమలుపరిచారన్నారు. సిహెచ్ఓ లక్ష్మీనారాయణ, సూపర్‌వైజర్ నిర్మలమ్మ, ఎంఎల్‌పిహెచ్ఒలు, ఎఎన్ఎంలు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి పర్యటన విజయవంతం చేయండి

ప్రజాశక్తి-శాంతిపురం: ఈనెల 27వ తేదీన మండల పర్యటనకు విచ్చేస్తున్న రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీపీ కె వసుంధర కోదండ రెడ్డి, జెడ్పిటిసి ఎస్.శ్రీనివాసులు సంయుక్తంగా కోరారు. మంత్రి పెద్దిరెడ్డి రాకపై చేయాల్సిన ఏర్పాట్లకు మండల సచివాలయ కేంద్రంలో వారు సోమవారం కార్యకర్తలు, నేతలు, అభిమానులతో సమావేశం అయ్యారు. మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, వైస్ ఎంపీపీ సరస్వతి రమేష్, రాష్ట్ర వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు జెయం కష్ణమూర్తి, నాగమ్మ, చంగప్ప, మండల వైసీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి ఇంజినీర్ మృతి

ప్రజాశక్తి-కార్వేటినగరం: ఈతకు వెళ్లి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తదేరాకండ్రిగలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా... పుత్తూరు పట్టణంలో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మార్కొండేయులు, శాంతి దంపతులకు ఇద్దరు కుమారులు. రెండవ కుమారుడైన ప్రకాష్ (22) సాఫ్ట్‌వేర్‌గా పని చేస్తున్నారు. అయితే పిల్లల సౌకర్యార్థం తిరుపతి మంగళంలో నివాసముంటున్నారు. వర్క్‌ఫ్రం హోంలో భాగంగా ప్రకాష్ ఇంటి నుంచే విధులు నిర్వహిస్తుండేవాడు. వరుసగా మూడు రోజులు సెలవు రావడంతో సొంత గ్రామానికి చేరుకున్నారు. దీంతో ప్రకాష్ తన చిన్ననాటి స్నేహితులతో కలిసి సరదాగా గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో ఊతాడేందుకు వెళ్లారు. మెట్లపై నుంచి దూకుతున్న తరుణంలో ఒకరిపై ఒక్కరు దూకడంతో ప్రకాష్ కు ఊపిరి ఆడకుండా పోయింది. దీంతో స్నేహితులు వెంటనే అతన్ని ప్రైవేటు వాహనంలో పుత్తూరు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మతి చెందినట్లు తెలిపారు. దీంతో కొత్తదేరా కండ్రిగ గ్రామంలో విషాదం అలుముకుంది. చేతికి అందివచ్చిన కుమారుడు మతి చెందడాన్ని జీర్ణించుకో లేక తల్లిదండ్రులు గుండెలవిసేలా రోధించడంతో గ్రామం సోకసంద్రంగా మారింది.

ఉప ముఖ్యమంత్రి పరామర్శ: బావిలో పడి ప్రకాష్ మతి చెందిన సమాచారాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కొత్త డేరా కండ్రిగ గ్రామానికి చేరుకుని ప్రకాష్ మతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మతుని కుటుంబాన్ని పరామర్శించారు.

బావిలో పడి తెలంగాణ వాసి...

ప్రజాశక్తి-శాంతిపురం: బావిలో పడి తెలంగాణ వాసి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా.. తెలంగాణ రాష్ట్రం, భద్రాద్రి జిల్లా, అర్నారావుపేటకు చెందిన కొంత మంది సోమాపురం హంద్రీనీవా కాలువ పనులు చేపట్టేం దుకు వెళ్లారు. అక్కడ పనులు చేస్తూ సోమవారం మధ్యాహ్నం ఎండ వేడిమిని తట్టు కోలేక బావిలో ఈత కొట్టేందుకు ఐదు మంది స్నేహితులు వెళ్లారు. బావిలో యూత్ ఆడుతుండగా వారిలో పుల్లారావు (43) మునిగిపోయాడు. ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో స్నేహితులు బావిని గాలించారు. బావిలోతు ఎక్కువ కావడంతో పుల్లారావు ఆచూకీ తెలియలేదు. దీంతో వారు కుప్పం ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమా చారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి వెళ్లి గాలిం చారు. బావిలో కూరుకుపోయి మృతి చెందిన పుల్లారావు బయటకు తీశారు. స్థానికుల సహకారంతో మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం వంద పడకల ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు రాళ్ళబుదుగురు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లోకేష్ వ్యాఖ్యలను వక్రీకరించారని ఫిర్యాదు

ప్రజాశక్తి-పలమనేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యలను వక్రీకరిస్తూ కథనాన్ని ప్రచురించిన ఓ దినపత్రికపై తెలుగుదేశం పార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 13న నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలో జరిగిన యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ దళితులను ఉద్దేశించి ప్రసంగిస్తూ దళితులకు వైసీపీ పీకిందేమి లేదు అన్నటువంటి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ కథనాన్ని ప్రచురించారు. దీన్ని ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ పలమనేరు నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ఆ పత్రికపై పలమనేరు ఎస్ఐ సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేశారు. నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గ్యాస్ నాగరాజు, నాయకులు గిరిబాబు, ఖాజా, చిన్ని, శ్రీధర్, రవి, సుధాకర్, శ్రీనివాసులు, లోకేష్, సాధిక్ ఉన్నారు.

పంటలపై ఏనుగుల గుంపు దాడి

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని పులిమడుగు తాండ గ్రామ శివారులలో రైతులు పండిస్తున్న పంటలపై ఏనుగుల గుంపు దాడి చేశాయి. వివరాలు.. ఆదివారం అర్ధరాత్రి ఏనుగుల గుంపు నానిన్య నాయక్‌కు చెందిన బంగాళదుంప గడ్డల 35 బ్యాగులను కొంత తిని, తొక్కి నాశనం చేశాయి. దీంతో సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సోలార్ కంచె అటవీ చుట్టూ ట్రంచులు తవ్వించి నివారణ చర్యలు తీసుకున్నారు. అనంతరం కాలక్రమేన వర్షాలు అధి కంగా కురవడం కారణంగా కందకాలు చెదును అయిపోయింది. దీంతో ఏనుగులు యదేచ్ఛగా పంటలపై పడి రైతన్నలకు అపారమైన నష్టం కలిగిస్తున్నాయి. ప్రభుత్వం నష్టపోయిన పంటలకు అంచనావేసి పరిహారం అందివ్వాలని బాధితులు కోరుతున్నారు. ఏనుగులు పంటలపై రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. అటవీ లోతట్టు ప్రాంతంలో ఏనుగులకు మేత, తాగు నీరు సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

IN THE COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.No.154/2022
O.S.No.611/2018

Between :
N.G.Doraswamy and another
......Petitioners/Plaintiffs
And:
R.Malathi and others
...Respondents/ Defendants
To
THE PROPOSED PARTY RESPONDENT/D4
ROSAMMA.B, widow of S.Bhupal, aged about 50 years, residing at #4-1923,Duraga Nagar Colony, Greamspet Post,Chittoor-517002,

Take notice that the petitioners have filed the above suit against you and others and notices sent to you several times, same were un-served as unclaimed. The above case is posted on **12-05-2023** for your appearance in the above court. You the proposed party respondent/D4 is hereby informed to appear in the above court on **12-05-2023 at 10.30 A.M** in person or though Advocate, failing which the matter will be heard and decided in expate.

// By order of the Court //

Sd/- M.B.HEMACHANDRA,
Advocate, Chittoor

III Judge
Before The Motor Accidents Claims Tribunal at Chennai

M.C.O.P.No. 5479 of 2021

1. **Mrs. B.Thulasamma**
2. **Mr. Bapanapalli Babu**

... Petitioners

Vs

1. **Mr. Ajay Kumar.K**
2. **Iffco Tokio General Insurance Co.Ltd.,** ... Respondents

Notice To 3rd Respondent

Mr. **Ajay Kumar.K,** Son of **K. Adhishe shadri Chowdari,** No.2-35, Pullaiah Gari Palli, Rangapeta, Chandragiri, Chittoor, Andhra Pradesh - 517102.

Sir.

Please take notice that the above case has been posted to 20-6-2023 for your appearance appecer in person ar through your pleader, failing which the Matter will be decided in your obsence.

M/s. S.Indumathy
Counsel for Petitioners, Chennai